తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
17 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురిఅయి చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద ఇటీవల దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని14 గ్రామాలకు గాను 28 మంది లబ్ధిదారులకు11 లక్షల 81 వెయ్యిలు 500 రూపాయల చెక్కులు రావడం జరిగింది.సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ లు చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతిరెడ్డి, పంజాల సతీష్ గౌడ్, కర్ర తిరుపతి రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, ఇల్లంత కుంట దేవాలయ ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి. నాయకులు చదువు జైపాల్ రెడ్డి,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మసాడి చొక్కా రావు,అలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్,మంతెన లక్ష్మీనారాయణ,చింతల నాగరాజు,ముసిపట్ల శశిధర్,చేపూరి రాజు,కర్ర కుమార్,ఆయా గ్రామాల లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల సేవా పక్వాడ కార్యశాల

బోధన్, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో సేవ పక్వాడ కార్యాశాల కార్యక్రమం బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోధన్ ప్రభారి కందగట్ల రాంచందర్ హాజరయ్యారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా 15 రోజులు చేయవలసిన సేవా కార్యక్రమాలు మరియు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం గురించి పార్టీ నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలిపాక బాలరాజు, గొడుగు ధర్మపురి , పప్పుల వేణు, గుంత గంగాధర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్, ఉపాధ్యక్షులు సందీప్,కార్యదర్శులు శివరాజ్, నిమ్మ శ్రీనివాస్, స్వప్నిల్ ,గంగుల శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గౌతం, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏశాల సూరి, దళిత మోర్చా అధ్యక్షులు కృష్ణ ,బిల్ల విజయ్, లింగం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది

### రామగుండం ఏసిపి రమేష్



**ముత్తారం సెప్టెంబర్ 16(జనంసాక్షి)**
విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్య అభ్యసించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామగుండం ఏసిపి రమేష్ అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం రోజున ఏసీపీ సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో రాష్ట్రం లోనే మొదటి సారి టీ ఫైబర్ వై-ఫై ద్వారా ఏఐ టెక్నాల జీతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి హైటెక్ విధానంలో బోధన చేస్తున్నారని అయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని అయన అన్నారు.గురువులను గౌరవించే పద్ధతి విదిగా అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థు లు పాఠశాలలో క్రీడాల తోపాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.చదువుల పేరుతో విద్యార్థులు మొబైల్ వాడటం ఎక్కువగా జరుగుతుందని మొబైల్ ఫోన్లు చదువుకు ఉపయోగపడేవి మాత్రమే చూడాలని కాని తెలియని యాప్,మెసెజ్ల లింక్‌లపై క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇరుగురాళ్ల ఓదేలు,పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వినతి

### కలెక్టర్ కి వినతిపత్రం అందజేత:జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్



**గంభీరావుపేట సెప్టెంబర్ 16(జనంసాక్షి ):**
రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆన్లైన్ ద్వారా చేయుటకు సిఎస్సి సెంటర్లకు అనుమతినివ్వాలి.. కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పౌర సేవలను మరియు రెవెన్యూ సర్వీసులు, ఆర్టిఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు చేసుకుని సేవలను సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ లకు చేయుటకు అవకాశం కల్పించాలని గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సిఎస్సి ద్వారా చేయుటకు అనుమతిని ఇవ్వాలనికోరుతూ జిల్లా కలెక్టర్కు తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సిఎస్సి సెంటర్ నిర్వాహకులు గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ అప్లికేషన్ చేసేలా కల్పించాలని కోరామన్నారు.అధ్యక్షులు బింగి క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు కూడేల్లి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ బండారి సృజన్, అంబటి సాయి కృష్ణ, రమేష్, ఆదిత్య రెడ్డి, ఏడబోయిన అనిల్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి కబ్జా.. ప్రహరి కూల్చేసిన అధికారులు..

**ముత్తారం సెప్టెంబర్ 16(జనంసాక్షి)**
ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మించిన ఘటన మండలంలో కలకలం రేపింది.సీతంపేట గ్రామస్తులు కబ్జా చేసిన వ్యక్తిపై పలుమార్లు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు భూ కబ్జాకు పాల్పడ్డ అన్నం రాజమల్లుకు పలుమార్లు నోటీసులు జారీ చేసిన కూడా పట్టించుకోకుండా తిరిగి ప్రహరి గోడ నిర్మించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మంగళవారం రోజున రామగిరి(ముత్తారం)ఎస్సై శ్రీనివాస్,ముత్తారం ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రహరిని కూల్చివేశారు.దీంతో ప్రభుత్వ భూమి రక్షించబడిందంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ విస్తిరణ అధికారి



**కోరుట్ల సెప్టెంబర్16 (జనం సాక్షి)!**కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట్ గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను ఉద్యాన విస్తిరణ అధికారి, అన్వేష్, లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం 30-34 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో పూత తీసివేయకుండా ఉంచుకోవాలని, త్వరలో ఆ తోటలలో పరాగ సంపర్కం కోసం పురుగులను విడుదల చేస్తామని తెలిపారు. చెట్ల పాదులలో ఎలాంటి గడ్డి మందులు పిచికారీ చేయవద్దని, మట్టలు కోయవద్దని సూచించారు. అలా చేసినచో మగ పూత ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి 3 నెలలకు ఒకసారి సిఫార్సు చేసిన ఎరవులు యూరియా 525 గ్రాములు, డిఏపి 325 గ్రాములు, పొటాష్ 500 గ్రాములు, ప్రతి 6 నెలలకు ఒకసారి మెగ్నీషియం సల్ఫేట్ 250 గ్రాములు, బోరాన్ 100 గ్రాములు మొక్క మొదలు నుండి 03 ఫీట్ దూరంలో వేసుకోవాలని సూచించారు. కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు మొక్కలు 90% సబ్సిడీపై రూ.20/- కే అందజేస్తున్నామని, ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు అందజేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత హెచ్ ఈ ఓ , ఏఈవోకు లేదా లోహియా ఫీల్డ్ ఆఫీసర్ కి గాని దరఖాస్తు చేసుకోగలరని సూచించారు.రైతులు ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ ఈనెల 25లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**రాయికల్ సెప్టెంబర్16 (జనం సాక్షి):**రాయికల్ పట్టణ కేంద్రంలోని చిన్న జీయర్ స్వా మి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌం డేషన్,జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా మహిళలకు అందిస్తున్న టైల రింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్, పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత వసతి,భోజన సౌకర్యంతో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్ కోర్సులో చేరడానికి చదవడం రాయడం వచ్చి ఉండాలని, హెూం ఎయిడ్ హెల్త్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులై,వయస్సు 18 నుండి 30 సంవత్స రాలలోపు గల వారు ఈనెల 25వ తేదీలోపు 9963347142 ఫోన్ నెంబర్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# జిల్లా ట్రస్మ అధ్యక్షులు కేశవరెడ్డికి ఘన సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకో బడినటువంటి అబ్బ కేశవ రెడ్డిని కమాన్పూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాల కంఫర్ట్ గ్రామర్, ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం ఆర్నకొండ వినయ్ కుమార్, చదువు వెంకట్ రెడ్డి లు శాలువాతో ఘనంగా సత్కరించారు గత 30 సంవత్సరాల నుండి విద్యారంగానికి చేస్తున్న సేవ లను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేశవ రెడ్డి విద్య రంగానికి మరిన్ని సేవలు అందించాలని కమాన్పూర్ మండల్ ప్రైవేట్ పాఠశా కంఫర్ట్ గ్రామర్ స్కూల్, ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంబేద్కర్ ఆశయ సాధకుడు మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ రచయిత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధకుడు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ నాయకులు, దళిత నాయకులు కొనియాడారు. మంగళ వారం మంథని నియోజకవర్గం పరిధిలోనికమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నిన్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పేరిట దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మరోమారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమకు కూడా పుట్ట మధు చరిత్ర ఏమిటో తెలియజేసే విధంగా పుస్తకాలు రాయడం వచ్చునని గుర్తేరగాలని హెచ్చరించారు. శ్రీపాద రావు, శ్రీధర్ బాబులు పెట్టిన రాజకీయ బిక్ష కారణంగానే రాజకీయ పదవులు వచ్చాయానే విషయాన్ని విస్మరించి వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అన్నారు. కలిసి మెలిసి ఉన్న పెంచికల్ పేట్ గ్రామంలో ప్రజల మధ్య రాజకీయ చిచ్చు రగిల్చారని ఆరోపించారు. ఇక్కడి స్థానికంగా ఉండే కొందరు నాయకులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో అందరిని కలుపుకపోకుండా ఒంటిద్దు పోకడతో వ్యవహారించారని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలోని నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని హితావు పలికారు. పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగురాల శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సయిాద్ అన్వర్, ఏఎంసి చైర్మన్ వైనాల రాజు, పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, నాయకులు, ఎం. ఏ రఫీక్, దాసరి గట్టయ్య, మల్యాల తిరుపతి, కుక్క రవీందర్, కుక్క చంద్రమౌళి, భూంపెల్లి రాజయ్య, గడప కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బొల్లపెల్లి శంకర్ గౌడ్, రెబల్ రాజు, ఆడెపు కోల నరేందర్, బాద్రపు శంకర్, మల్యాల మహేష్, తీగల రాజయ్య, నగునూరి నర్సయ్య గౌడ్, లింగాల కుమార్, అనవేన వేణు, దొంతుల సదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వ నిర్వహించాలి



**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వికాస్ రావు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు మంగళవారం ఆయన వేములవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగా ణకు 1948 సెప్టెంబర్ 17 న అసలైన స్వాతంత్రం వచ్చింద న్నారు.తెలంగాణలోని ఏ స్కూల్ కి వెళ్ళిన స్వాతంత్రం ఎప్పుడు వచ్చిందని అడిగితే ఆగస్టు 15 చెప్తారని, తెలంగాణకు నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17న వచ్చిందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరూ తెలుపాలన్నారు. మతోన్మాది ఖాసిం రజ్వీ ఆధ్వర్యంలో రజాకర్ల మూకలు ఎన్నో అకృత్యాలు చేశారన్నారు. మనుషులను వరుసగా నిలబెట్టి తుపాకులతో కాల్చి చంపడంతో పాటు చెట్టుకు కట్టి సామూహికంగా ఉరి తీయడం, మహిళలను నగ్నంగా బతుకమ్మ లాడించడం, హత్యలు, అత్యాచారాలు,అగ్రైత్యాలు, దోపిడీలు నిజాం పాలనలో తెలంగాణ ఎన్నో ఆకృత్యాలకు గురైందన్నారు. ఆదివాసీలు ఇలా చాలామంది అణిచివేయబడ్డారన్నారు. రైతులను పన్నుల రూపేణా అనేక ఇబ్బందులు పెట్టారని, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది అసువులు బాసారని, మతమార్పిడిలనుప్రోత్సహించారనివి మర్శించారు. 1998 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆనాటి భాజపా రాష్ట్ర అధ్యక్షులు, సిహెచ్ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని, సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజం కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాటి కేంద్ర హెూంశాఖ మంత్రి అద్వాని పాల్గొన్నారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు బిజెపి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తుందన్నారు.సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వేములవాడలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆయన వెంట భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, అర్బన్ మండల అధ్యక్షుడు శేఖర్, భాజాపా నాయకులు కుమ్మరి శంకర్, బండ మల్లేశం యాదవ్, అల్లాడి రమేష్, రాజకుమార్, సంటి మహేష్, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ తో పాటు నియోజకవర్గంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



**మేడిపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):**మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన నుతి పెల్లి శంకర్ కొంత కాలంగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నా డు. శంకర్ వయసు 55 సంవత్సరాలు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. నిన్నటి రోజు ఉదయం చాతి లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు వైద్య పరీక్షల అనంతరం గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. అందరితో ఆప్యాయంగా ఉండే శంకర్ లేడన్న విషయాన్ని తెలుసుకున్న ఆటో యూనియన్ సభ్యులు, కట్లకుంట గ్రామ స్తులు భౌతిక గాయానికి నివాళులర్పించి తమ సానుభూతిని తెలియజేశారు.

# పలువురిని పరామర్శించిన హాట్రిక్ మాజీ ఎమ్మెల్యే షిండే



**బిచ్కుంద సెప్టెంబర్ (జనంసాక్షి)** జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్ర తెరాస నాయకుడు మైపత్ హన్మండ్లు మరియు వ్యాపారవేత్త ఖైసర్ సెట్ గత కొన్ని రోజులు క్రితం ప్రమాదవశాత్తు గాయపడ్డారు. దీంతో జుక్కల్ నియోజకవర్గ మాజీ హాట్రిక్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు నాల్చర్ రాజు, బస్వరాజ్ పటేల్, సంజు పటేల్, బొల్లి గంగాధర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడిగా అనిల్ కుమార్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ అనుబంధం (బీజేవైఎం) భారతీయ జనతా యువ మోర్చ 8వ కాలనీ మండల అధ్యక్షుడిగా ఐలవేన అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అఖిల్ గౌడ్‌లను బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్ ప్రకటించారని తెలిపారు. గతంలో అనిల్ కుమార్ ఏబీవీపీ కేశవనగర్ మండ లం కన్వీనర్‌గా బీజేవైఎం, జిల్లా కార్యదర్శిగా, బాధ్యతలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, బీజేపీ జిల్లా నాయకులు మూకిరి రాజు, శశికుమార్‌లకి, అదేవిదంగా కాలనీ బీజేపీ సీనియర్ నాయకులకు, మండలం నాయకులకు పట్టణ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ ప్రవేశంపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని బలోపేతం కృషి చేస్తామని తెలిపారు.

## వీణవంకలో ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్ఎం మేలా



**వీణవంక సెప్టెంబర్ 16(జనం సాక్షి)** వీణవంక మండలంలోని వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తెలుగు,ఇంగ్లీష్,గణితం గణితం,పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను బోధించడానికి అవసరమైన బోధనోపకరణాలను మండల పరిధిలోని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అద్భుతంగా తయారు చేశారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోర్కల్ నందు నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైనమండల విద్యాశాఖాధికారి శ్రీమతి సుద్దాల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం కావడానికి లో కాస్ట్ నో కాస్ట్ తో తయారుచేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుం టారని తెలియజేశారు.వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చాలా తక్కువ ఖర్చుతో ఉపయోగకరమైన బోధనోపకరణాలు తయారు చేశారని ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేశారు.న్యాయ నిర్ణేతలుగా తిరుపతిరెడ్డి, అమరేందర్,శ్రీకాంత్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి శ్రీనివాస్,మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీకాంత్,చంద్రశేఖర రావు, కరుణాకర్ రెడ్డి, నాగిరెడ్డి,మధు,పద్మావతి,పుష్పలత తోపాటు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 16 జనం సాక్షి...**మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధ్యత కుటుంబాలను మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శిం చారు. గోపాల్పేట్ గ్రామానికి చెందిన రాజంపేట పోచయ్య,ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని,రాజంపేట యాదగిరి కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్కి గురై చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించి ఆర్థిక సాహాయం అందజేశారు.వెంకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి తల్లి,జలాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమాలలో మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సిద్దయ్య,వంశీకృష్ణ గౌడ్,మంగలి యాదగిరి,సంతోష్ గౌడ్,వెంకటరెడ్డి,హనుమంత్ రెడ్డి,కాంత్ రెడ్డి,మోతే శ్రీనివాస్,ఫరీద్,లక్ష్మీకాంతం తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక



**కోరుట్ల సెప్టెంబర్16 (జనం సాక్షి):** కథలాపూర్ మండలంలోని మాగే హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి బండపెల్లి శ్రీరామ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు .జగి త్యా ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొన్న తర్వాత అతను ఎంపికయ్యాడు.రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 25న నిజామాబాద్‌లో జరగన ున్నా యి.శ్రీరామ్ సాధించిన విజయానికి పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మరియు ఇతర అధ్యాపక సభ్యులు అభినందించారు.

## కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ పోరాటాలు చేస్తోంది

### ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి ముస్క సమ్మయ్య



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : సింగరేణి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తోందని ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి ముస్క సమ్మయ్య అన్నారు. మంగళవారం ఓసీపీ–3 కృషి భవన్‌లో జరిగిన గేట్‌మీటింగు ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల ప్రధానమైన సమస్యలపై సీఅండ్ఎండీ లెవెల్, డైరెక్టర్ (పా) లెవెల్ మీటింగ్లలో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చిన సొంత ఇంటి పథకం, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రిఫండ్ ఇవ్వడం, మారుపేరు కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించడం, ఎన్ మైనస్ వన్ ప్లేడేల గూర్చి, డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగాలు కల్పించడం, పెండింగ్ క్యాడర్ స్కీములు మెరుగుపరచడం మొదలగు సమస్యల పరిష్కారానికి సర్క్యులర్స్ ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులు ఎంతగానో ఎదురుచూస్తున్న లాభాల్లో వాటాను ప్రకటించక పోవడాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 12న జరగాల్సిన స్ట్రక్చర్ మీటింగ్ బహిష్కరించడం జరిగిందని తెలిపారు. సింగరేణి యాజమాన్యము, రాష్ట్ర ప్రభుత్వము కుమ్మక్కై కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే ఏఐటీయూసీ యూనియన్ చూస్తూ ఊరుకోదని పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగివచ్చి వాస్తవ లాభాలు ప్రకటించి 35శాతం వాటా కార్మికులకు చెల్లించాలని, కార్మిక సమస్యల పరిష్కారానికి సర్క్యులర్లు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల జరగబోయే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కొన్ని సంఘాలు పని కట్టుకొని ఏఐటీయూసీనీ బదనాం చేయాలని చూస్తే కార్మికులు వాస్తవాలు గ్రహించాలని కోరారు. సెప్టెంబర్ 19న జీఎం ఆఫీస్‌ల ముందు జరగబోయే ధర్నాలలో పెద్ద సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్జీ–2 ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ గేట్ మీటింగులో ఎల్. ప్రకాష్, కే. రాజరత్నం, బీ. అన్నారావు, గంధం సాంబశివరావు, ఎజ్జ రాజయ్య, మోటపకుల మహేందర్, కుమారస్వామి, రవీందర్, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ వేణు, గాజుల వీరస్వామి, బండారి మల్లేష్ పుల్లూరి ఎంబడి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు.సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయిందని. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైందని,భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చివరకు భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు.ఒక ప్రాంతానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిన రోజంటే అది పెద్ద పండగ రోజు. కానీ తెలంగాణకు స్వాతంత్ర్యం దక్కిన 17 సెప్టెంబర్ మాత్రం ఇక్కడ ఏ ప్రత్యేకతా లేకుండా, నేటి తరానికి తెలియకుండా తొక్కిపెట్టారని. నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమై కర్నాటక, మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విముక్తి దినోత్సవాలను నిర్వహిస్తున్నాయని. అయితే సంతుష్టీకరణ రాజకీయాలకు పెద్దపీట వేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు 17 సెప్టెంబర్ ను అధికారికంగా నిర్వహించేందుకు వెనకడుగు వేశారన్నారు.ఇక్కడి స్వాతంత్ర్య పోరాటం, నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా,వారిని సముచితంగా స్మరించుకోవాలన్నా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని 1998లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయించింది. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపాలని అన్నారు.ఈ సమావేశంలో పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి బర్కం లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి కర్నే హరీష, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి భాగయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, చందుపట్ల లక్ష్మారెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, గంభీరావుపేట్ వీర్నపల్లి మండల అధ్యక్షులు కోడె రమేష్, లకుపతి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం ఉద్యోగుల పక్షాన నిలబడ్డారు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల పక్షాన నిలబడ్డారని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ, ఉద్యోగ లోకం అణిచివేతకు గురవుతున్న తరుణంలో తెలంగాణ ఉద్యోగులకు సోమవారం అఖిలభారత ఉద్యోగ సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేక చొరవతో తెలంగాణ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలన్నింటిని తిరిగి శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి, ఉద్యోగుల మనోభావాలను గౌరవించిన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు, జి ఏ డి అధికారులకు, ముఖ్యంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్,టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ కు, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ కు టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ముజీబ్ కు ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన మరియు టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ తదితరులు ఉన్నారు.

# గురువులను పూజించడం తమను తాము గౌరవించుకోవడమే

## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** ప్రతీ ఒక్కరి అభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం అని రుద్రంగి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ రుద్రంగి పాఠశాలలో జరిగిన మండల స్థాయి గురుపూజోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమానికి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్య తను వివరించారు. విద్యా రంగ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర విలువైనదని పేర్కొన్నారు. గురువులను సత్కరించడం సమాజ ధర్మమని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని అన్నారు.మండల విద్యాధికారి నల్లపురి రామకృష్ణ ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహిస్తూ మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని విద్యార్థులకు సరైన జీవన విలువలు తెలియజేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపుని చ్చారు. కాంప్లెక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు %-% 2025ను క్రింది ఉపాధ్యాయులు అందుకున్నారు.బండరపల్లి అంజలి స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్), జెడ్పి.ఎస్.ఎస్ రుద్రంగి ముంజ స్వప్న స్కూల్ అసిస్టెంట్ (బయో సైన్స్), మానాల,వద్దేపల్లి శ్యామల పీఎస్‌హెచ్ఎమ్, ఎంపీపీ ఎస్ రుద్రంగి (ఎస్సీ కాలనీ)కాచర్ల ప్రతిభ %-% పీజీటీ (ఇంగ్లీష్), టి డబ్ల్యూ ఈ ఐఆర్ఎస్ గర్ల్స్ స్కూల్, మనాల మంకు వనిత %-% ప్రత్యేకాధికారి, కేజీబీవీ రుద్రంగి అయ్యోరి జ్యోతి ప్రసన్న %-% సెకండరీ గ్రేడ్ టీచర్, ఎంపీపీ ఎస్ రుద్రంగి వీరందరినీ ఘనంగా సన్మానిస్తూ అతిథులు అభినందనలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం వీరు చేస్తున్న కృషి చిరస్మరణీయమని, భవిష్యత్తులోనూ మరింత నిబద్ధతతో సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ రుద్రంగి పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గడప వేణుకుమార్,మండల ఎంఐఎస్ ఎల్ల గంగాధర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు.



## మూడవ వార్డులో హెల్త్ క్యాంప్. 49 మందికి వివిధ రకాల పరీక్షలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి)** : మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో మంగళవారం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 49 మంది ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిషాద్, రఫిక్, ఎమ్మెల్ హెచ్పి దివ్య, ఏఎన్ఎం రమాదేవి, చైతన్య, ఆశా కార్యకర్తలు సుజాత, కోమల, సుగుణ తో పాటు మూడో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన

### జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ



**మేడిపల్లి,సెప్టెంబర్16(జనంసాక్షి):** మండలంలోని కళాశాలలో వి ద్యా ర్థు లను ఉద్దేశించి నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రతి రోజు కళాశాలకు హాజరు అవుతూ మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అమలు పరిచే ఎఫ్ ఆర్ ఎస్ ను అందరూ ఫాలో కావాలని చెప్పడం జరిగిందివిద్యార్థుల భవిష్యత్తు దృశ్య ప్రభుత్వం కల్పించే ఈ ఉచిత విద్య మరియు రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్ ,మెడిసిన్ విద్యల్లో సీట్లు సంపాదించే విధంగా కష్టపడాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఉపన్యాసకులు అనీష్,రాజు, సాయికృష్ణ, రాంబాబు, విశ్వ ప్రసాద్,జ్ఞానేశ్వర్,రాజు,నాగేశ్వరిలు పాల్గొన్నారు.

## కుడిది గట్టయ్య 15,వ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి)** : సుల్తానాబాద్ మున్సిపల్ మూడో వార్డుకు చెందిన కీర్తిశేషులు కుడిది గట్టయ్య15 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందునూరి వారితోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు ప్రారంభం



**బోధన్, సెప్టెంబర్ 16 ( జనంసాక్షి )** : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రోడ్లకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం సాలూర మండలంలో మరమ్మత్తు పనులు ప్రారంభమైనాయి. ఈ మేరకు సాలూర మండలంలోని మందర్న నుండి సుంకిని గ్రామానికి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిస్థాయిలో దెబ్బతిన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అయితే నష్టపోయిన పంట పొలాలతో పాటు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టే విధంగా అధికారులను ఆదేశించారు. దాంతో నేడు మందర్న - సుంకిని గ్రామాలకు వెళ్లే రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, రైతులు ఉన్నారు.

## హమాలీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**పిట్లం సెప్టెంబర్ 16,(జనం సాక్షి)**పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటి,హమాలీ,దాడవాయి వర్కర్స్ యూనియన్ ఎఐటి యూసి రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బురెం బాల్ రాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జరగనున్న మీటింగ్ ను విజయవంతం చేయాలని అన్నారు.కేంద్రం తెచ్చినటువంటి మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని,మధ్య తగతి ప్రజలను అన్యాయం చేయద్దు అని పేర్కొన్నారు. కార్మికుల పొట్ట కొట్టి వారి సంపదను బడా బాబులకు దోచిపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎఐటియూసి జనరల్ సెక్రటరీ,సభ్యులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జీవన జ్యోతి సేవా సంఘం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి బ్లడ్ సెంటర్ కావేరి హొటల్ పక్కన లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని ఐవిఎఫ్ సేవా దళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని హెల్మెట్ ను ప్రతి ఒక్కరు ధరించాలని ఉద్దేశంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని వారి అభిమానులు పెద్ద సంఖ్య లో ఈ శిబిరానికి విచ్చేసి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాల నుకున్న వారు మరిన్ని వివరాలకు 9492874006,8897349872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి)** : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యా ర్థులు సౌత్ ఇండియా కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబ రిచి బంగారు పథకాలు సాధి ంచారు. ఈనెల 14న కరీం నగర్ లో జరిగిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్పారింగ్,కట విభాగంలో సాయి మణిదీప్,ఎస్ సృజన్ బంగారు పథకాలు సాధించగా కట, స్పారింగ్ విభాగంలో తరుణ్, అభిరామ్, శ్రీతన్ రజత పథకాలు సాధించారు.కటా విభాగంలో మైత్ర వరుణ్ కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలిసిన దుగ్యాల, చీటీ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దుగ్యాల సంతోష్ రావు, చీటి సతీష్ రావు జన్మదిన సందర్భంగా మంగళవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావును మర్యాదపూర్వకంగా కలవడంతో, ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ దుగ్యాల సంతోష్ రావు, చీటి సతీష్ రావు రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న సంతోష్ రావు సతీష్ రావులను అభినందించారు.

## అదనపు తహసీల్దార్ అన్నపురెడ్డి రాకేష్ ను సన్మానించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) : అదనపు తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అన్నపురెడ్డి రాకేష్ ను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడు తూ మండలంలోని రైతు సమస్యలను వెనువెంటనే పరిష్కారం చేయాలని అదనపు తహసిల్దార్ రాకేష్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.



# చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోబోం




**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :**తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని, చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోబోమని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ పోరాట విషయాలను ప్రజల్లోకి విస్తృతంగా వివరించే పనిలో భాగంగా మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ముబారక్ నగర్ లోని బీడీ కంపెనీలో కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిజాం నవాబుకు తాబేదారులుగా ఉన్న దొరలు, భూస్వాములు పటేల్, పట్వారిలు జాకీర్దారులు, జమీందారులు పేదలతో తో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారిపైన దౌర్జన్యాలను చేస్తూ విపరీతమైన పనులను మోపటంతో వాటిని సహించలేక ప్రజల్లో తిరుగుబాటు వచ్చి కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘాలను ఏర్పాటు చేసుకొని కుల ,మత ప్రాంతాలకు అతీతంగా దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 3 వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేశారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులది అని ఆయన అన్నారు. ఈ పోరాటంలో 2 వేల మంది వరకు దొరలు, రజాకార్ ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. తరువాత పటేల్ సైన్యం దొరల కు వత్తాసు పలికారు దానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మరో 2 వేల 5 వందల మంది పేదలు, కమ్యూనిస్టు లు ప్రాణాలు కోల్పోయారు అని ఇంతటి చరిత్ర కమ్యూనిస్టు లకు ఉంటే దాన్ని వక్రీకరణ చేస్తున్న బిజెపి విధానాలను ఎండ గట్టి ఈ పోరాటం కు కమ్యూనిస్టు లే వాదులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్, కార్మిక నాయకులు సాయిలు, మోహన్, ఖాదర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాలలో ఆరోరోకు చేరిన ఎన్ఎస్ఎస్ క్యాంపు



**రామడుగు(జనంసాక్షి):** ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఈ స్రవంతి ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.స్కూల్ విద్యార్థులలో క్రమశిక్షణ కార్యక్రమాలు గ్రామంలో సర్వే నిర్వహించారు.కరీంనగర్ సైబర్ క్రైమ్ వారు హాజరై ఆన్లైన్ మోసాలను మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ప్రముఖ సీనియర్ హాస్య నటుడు ఆర్ఎస్ నంద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలాగే సంస్కృతి రంగాలలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ముత్తారం సెప్టెంబర్ 16(జనంసాక్షి) ముత్తారం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని ఎంఈఓ హరిప్రసాద్ అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మంగళవారం రోజున తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి సురేష్ అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోపోతారం ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ రాజ్యం, ఖమ్మం పల్లి ప్రధానోపాధ్యాయుడు దసరాది రాంబాబు,తో పాటు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశంగా చేర్చాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**రామడుగు(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో పాఠ్యంశంగా చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా రామడుగు మండలంలోని గుండి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట అమరులు గుండి దామోదర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని, 4500 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గంటే రాజేశం, గుండి గ్రామ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్, ముంజాల ప్రవీణ్ గౌడ్, మేకల నాగరాజు, దికొండ కుమారస్వామి, మచ్చ నరసయ్య ,ఏగుర్ల మల్లేశం, మచ్చ హరీష్ ,ఎండి అజీమ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు

# 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమే

### సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయక కార్యదర్శి నరేష్



**గోదావరిఖని, జనం సాక్షి :**చరిత్రను నిర్మించలేని ఆర్.ఎస్.ఎస్, బిజేపీ పార్టీలు చరిత్రను వక్రీకరించడం అవివేకం. నిజాం నావాబు, రజాకార్ల అరాచ కాలకు, పల్లెల్లో దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారి, జాగీర్దార్ లు సాగించిన క్రూరత్వాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గేరిల్లా సాయుద రైతాంగ పోరాటం విరోచితంగా జరిగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారు. పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారు. తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే,హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దోపిడీ, అరాచకాలు సగ బాగానికి పైగా చేశారు. కానీ బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజాలు నాటుతుందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ. పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ తిరుగుబాటుతో నిజాం నవాబు, ఖాసీం రిజ్వి సైన్యంతో పాటు గ్రామాల్లోని దొరలు, భూస్వాములు, పటేల్లు పలాయానం చిత్తగించారు. ప్రజల పోరాటానికి తట్టుకోలేని నిజాం నవాబు భారత ప్రధాని నెహ్రూ, పటేల్ లను ఆశ్రయించి లోపాయికారి ఒప్పందం కూదుర్చుకొని లొంగిపోయాడు. 1948 సెప్టెంబర్ 17 న "పోలీస్ చర్య" ఆఫరేషన్ ఫోలో పేరుతో తెలంగాణ పై దండేత్తి వేలాది మంది కమ్యూనిస్టులను, ప్రజలను ఊచకొతతో రక్తపుటేరులు పారించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను హరించారన్నారు. వేలాది మందిని అత్యంత కృరంగా హాత్య చేసిన చీకటి రోజు విలీనమో? విమోచనమో? ఎట్లవుతుంది. అది తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహమే అవుతుంది.లి సెప్టెంబర్ 17 చర్యతో తిరిగి నిజాం నవాబును సత్కరించి, వేల కోట్ల నజారణతో ప్రభుత్వ బాధ్యతల్లో కూర్చోబెట్టారు. పట్టణాలకు పారిపోయిన దొరలు తిరిగి గ్రామాలకు వచ్చి ప్రజల భూములను బలవంతంగా లాక్కొని చాలామని మవుతున్నారు. అనేక అసమానతలు నేటికీ రాజ్యమేలుతున్నాయి. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమే. ఈసందర్బంగా జిల్లా వ్యాప్తంగా విద్రోహ సభలను, నిరసనలు చేయాలనీ విప్లవ శ్రేణులకు, ప్రజాస్వామిక వాదులకు, మేదావులకు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ. పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.

## తెలంగాణ విమోచన దినోత్సవం కర పత్రాలు విడుదల

**పిట్లం సెప్టెంబర్ 16,(జనం సాక్షి)**తెలంగాణ విమో చన దినోత్సవం పురస్కరించుకొని పిట్లం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ కరపత్రా లను ఆవిష్కరించడం జరిగింది తెలంగాణా లో భార తీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచన దినోత్సవం ని అధికారికంగా నిర్వహి స్తామని పిట్లం మండల అధ్యక్షులు సాయి రెడ్డి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము ,కామారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రవిచంద్ర ,మాజీ సర్పంచ్ శివాజీ రావ్ ,ప్రధాన కార్యదర్శి లు రాజు,దేవేందర్ సెక్రటరీ ప్రభాకర్ , ఉపాధ్యక్షులు సాయి గోండ✓,అనిల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు వెంకట్ డాక్టర్,బాల్ రాజ్, కమప్ప,శంకర్,గోపాల్ ,శ్రీకాంత్ రెడ్డి రమేష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్టులపై కేసులంటే.పత్రికా స్వచ్చను కాలరాయడమే

### టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయి ంచడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరా యడమే నని తెలం గాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న మంగళ వారం జారీ చేసిన ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్ లకు చాలా ప్రా ముఖ్యత ఉండేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్ లపై ప్రభు ఓత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేసినం దుకు తమ అసోసియేషన్ తరప్ున తీవ్రంగా ప్రభుత్వం ఈ విష యంలో పునరాలోచన చేయకుంటేరాష్ట్రవ్యాప్తంగానిరసన కార్యక్రమాలను చేపడతామని అయన హెచ్చరించారు.

# నిజంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద

## 9 గేట్ల ద్వారా నీటి విడుదల

**నిజంసాగర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజం సాగర్ ఎగువ ప్రాంతాల నుండి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతాల నుండి 50. 498. క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు నుండి మాజీరాలోకి 9 వరద గేట్ల ద్వారా62.549 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్టులో17.802 టీఎంసీలకు గాను 17.528. టీఎంసీల నీరు నిలువ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల ంలోని సముందర్ తండాలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల బోధనా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధారి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**గాంధారి సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా గాంధారి మం డలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వండ్రికల్ గ్రామంలోని రోడ్డు బ్రిడ్జిని, గుర్జాల్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను ఆయన సందర్శిం చారు. పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించడం. వంటశాల పరిశీలి ంచి పిల్లలకు నాణ్యతను భోజనం అందించాలని తనిఖీ చేశారు. డిపిఓ మురళీ, డి ఎల్ పి ఓ సురేందర్, ఎంపీడీవో రాజేశ్వర్, తాసిల్దార్ రేణుక చౌహన్, ఎంపీ ఓ లక్ష్మి నారాయణ, హౌసింగ్ పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి వరదలు వ్యక్తి గల్లంతు



**నిజంసాగర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** నిజాంసాగర్ మండలం లోని నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన వరద నీటిలో ఓ వ్యక్తి వాగు దాటుతుండగా నీటిలో గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన చాకలి ప్రవీణ్ (35) అచ్చంపేటలోని తన బంధువుల ఇంటికి బయలు దేరాడు. నిజాంసాగర్ వరద గేట్లు తెరిచి తెరిచిన సందర్భంగా వరద నీరు ఎక్కువైంది. నాగమడుగు దాటడానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యాడు. సాయంత్రానికి గజ ఈతగాళ్లు. ఎన్టీఆర్ ఎఫ్ బృందాలు గాలించగా ఆచూకీ లభించలేదు. నిజం సాగర్ ఎస్సై శివకుమార్ ఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

జనంసాక్షి గంగాధర.న్యూస్.మండలంలోని ఆయా గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీడీఓ దమ్మని రాము. పరిశీలించారు.కురిక్యాల గ్రామంలో సాయి వెంకటరమణకు చెందిన బయో గ్యాస్ ప్లాంటేషన్ ఎస్బిఎం టీముతో కలిసి పరిశీలించారు.అనంతరం ఇస్లాంపూర్. వెంకంపల్లి. గోపాలరావుపల్లి.గ్రామాలలో నూతనంగా నిర్మించే గ్రామపం చాయతీ భవనాలకు భూమిని పరిశీలించారు.ఆయన వెంట ఎంపీఓ గౌరి రమేష్.ఎస్బిఎం టీం సభ్యులు రమేష్. వేణు.పీఆర్ డిఇ రాజేంద్ర ప్రసాద్.ఏఇ సతీష్.పంచాయతీ కార్యదర్శి జ్యోతి. తదితరులు ఉన్నారు.



## పోషణ్ బి పడాయి బి పై శిక్షణ

**సదాశివ నగర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** సదాశివ నగర్ మండల ంలోని ఆడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఓషన్ బి పడాయిబి శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగళవారం నుండి గురువారం వరకు శిక్షణ తరగతు నిర్వహించారు. రామారెడ్డి సదాశివనగర్ తాడ్వాయి మండలకు చెందిన అంగన్వాడీ టీచర్లు శిక్షణ తరగతులు పాల్గొన్నారు. జీరో నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు నవచేతన ,మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సర పిల్లలకు ఆదర్శ శీలా ఈ రెండిటి పైన అవగాహన కల్పించినట్లు తెలిపారు. బాల్య సంరక్షణ విద్యను ప్రోత్సహించడం. దివ్యాంగుల పిల్లలతో సహా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో దృష్టి పెట్టడం పైన శిక్షణ ఇచ్చారు. ఎస్ఏఎంఎం నిర్వహణపైం పౌష్టికాహార పైన అవగాహన కల్పించారు. 2020 జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, పద్మ ,వనజ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే



**పిట్లం సెప్టెంబర్ 16,(జనం సాక్షి)**పిట్లం మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకులు భాస్కర్ గారి మాతృ మూర్తి కొన్ని రోజుల క్రితం మరణించారు.అదే గ్రామానికి చెందిన యువకుడు శివ కుమార్ కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందా రు. చిన్న కొడపగల్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుండా రెడ్డి గారు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వీరి కుటుంబాలకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీర్కూర్ సోసైటీ ఇన్ఛార్జి ఛైర్మన్ గా ఇంగు రాములు బాధ్యతల స్వీకరణ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ ప్రాథమిక సహకార సంఘం ఇన్ఛార్జి ఛైర్మన్గా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన ఇంగు రాములు మంగళవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి విఠల్ ఆయనకు ఉత్తర్వుల కాపీ అందజేసి బాధ్యతలను అప్పగించారు. నూతన ఛైర్మన్కు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సహకార సంఘం సిబ్బంది శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం నూతన ఛైర్మన్ ఇంగు రాములు మాట్లాడుతూ తమ నాయకులు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్రెడ్డి, మండల నాయకులు, రైతుల సహకారంతో సహకార సంఘాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బోయిని శంకర్, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, నాయకులు మియాపూర్ శశికాంత్, అంబలి బస్వరాజ్, అవారి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 16 జనం సాక్షి...**మండలంలోని మాటూరు,మాసంపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంట పొలాలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ మాట్లాడుతూ నీట మునిగిన పంట పొలాలకు ఎకరానికి లక్ష రూపా యల పంట నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య, నాయకులు దుర్గారెడ్డి,మోతే శ్రీనివాస్ ,ఫరీద్, వంశీకృష్ణ గౌడ్,నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంతం,విజయ్ కుమార్, పరిశోధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లోలో హిందీ దినోత్సవం



**సదాశివ నగర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** హిందీ దినోత్సవం సందర్భంగా సదాశినగర్ మం డల్ మరియు గాంధారి మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ సదాశినగర్ మండల్ లోని మోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జిల్లా విద్యా అధికారి జోసెఫ్ సార్ . మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజా రెడ్డి మరియు ఎంఎన్ఓ దామోదర్ రెడ్డి, గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా గౌరవ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గారి తండ్రి గారు రిటైర్డ్ హిందీ పండిట్ రాజేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా పద్మాజివాడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకర్షణగా నిలిచారు. నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. డీఈఓ సార్ రాజుగారు మాట్లాడుతూ హిందీ యొక్క గొప్పతనాన్ని ప్రశంసిస్తూ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశినగర్ మండల్ గాంధారి మండలం హిందీ కాంప్లెక్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చంద్రమౌళి, ఇంద్ర, శేఖర్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం ,సహేందర్, జ్ఞానేశ్వర్ రమేష్ మెహర్ ఉన్నిసా, కవిత సుకుణ తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ యోగా పోటీలకు కూరపాటి శ్రీలత ఎంపిక



**మంథని, (జనంసాక్షి) :** అల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో యోగా విభాగం పోటీలకు పెద్ద ప ల్లి జిల్లా జిడికే2 టౌన్ సర్కిల్ పరి ధి కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ మహిళ కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత ఎంపికైంది.8వ కాలనీ నివాసి అయినా కూరపాటి శ్రీలత ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం పొందారు. హైదరాబాదు లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీనకు ట్రైనింగుకు వెళుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝా, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ శ్రీనివాస్ తో కలిసి అభినందిస్తూ శాలు వాతో సన్మానించి, అక్టోబర్ నెల 13 నుండి 17 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే భారతదేశ స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించి తెలంగాణ పెద్దపెల్లి జిల్లా కమిషనరేట్ పేరు నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**మంథని, (జనంసాక్షి) :** మంథని మునిసిపలిటీ లోని ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మంగళవారం మంథని పటేల్ ఐ కేర్ హాస్పిటల్, కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, సీబీపీ, కంటి పరీక్షలు చేసి, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 400 మంది జనం హాజరై ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నట్లు అదిత్య హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.



# ఇటీవల మరణించిన కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే

**పిట్లం సెప్టెంబర్ 16,(జనం సాక్షి)** పిట్లం మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకులు భాస్కర్ గారి మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం మరణించారు. అదే గ్రామానికి చెందిన యువకుడు శివ కుమార్ కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. చిన్న కొడపగల్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుండా రెడ్డి గారు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వీరి కుటుంబాలకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు.

# మాచనపల్లి గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారుల విచారణ





**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం మాచినపల్లి గ్రామానికి చెందిన పర్లపెల్లి ఎల్లయ్య భార్య రాజమ్మ ల కుమారుడు పర్లపెల్లి శంకర్ గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయాడని, తమ కుమారుడైన శంకర్ భార్య సుశీల గత సంవత్సరం నుండి వారి పోషణ బాగోగులు చూడటం లేదని ఎల్లయ్య దంపతులు ఆర్డీఓ కి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును స్వీకరించిన ఆర్డీవో ఎల్లయ్య దంపతులకు పోషణ నిమిత్తం నెలకు 5000/- రూపాయలు ఇవ్వాలని కోడలు సుశీల కి ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీని శంకర్ భార్య సుశీల ఆర్డిఓ ఆదేశాలను అనుసరించడం లేనందున ఈ విషయమై మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ చేపట్టి ఆర్డిఓ ఆదేశాలు అనుసరించాలి అని తెలియజేస్తూ వృద్ధుల చట్టంపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. సత్యనారాయణ, డివిసి కౌన్సిలర్ పద్మావతి మహిళా సాధికారత కేంద్రం , జెండర్ స్పెషలిస్ట్ ఈ. శైలజ, పోలీస్ కానిస్టేబుల్స్ ఓ. రవి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక గ్రామాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ముత్తారం సెప్టెంబర్ 16(జనంసాక్షి)** కరీంనగర్ మానేరు డ్యాంలోకి ఎగువ ప్రాతంలో నుండి నీటి ప్రవాహం ఉన్నందున అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఇరిగేషన్ అధికారులు వరద గేట్ల ద్వార నీటివిడుదల చేయనున్నారని ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మానేరు డ్యాం నీటిపారుదల శాఖ జారీచేసిన సమాచారం మేరకు ముత్తారం మండల మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆయన ప్రజలకు తెలిపారు. అధికారుల సూచనలు పాటించి మానేరు వైపు వెళ్లకూడదని ఆయన కోరారు.మానేరు డ్యాం గేట్లు ఎత్తడం వలన మానేరు పరివాహక గ్రామాలైన పారుపల్లి,ముత్తారం, అడవిశ్రీరాంపూర్, సందరేల్లి, ఖమ్మంపల్లి, జిల్లాల్లపల్లె తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అయన కోరారు.

## వంతెనకు 50 లక్షల మంజూరు..

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని విట్టల్వాడి తాండ గ్రామం నుంచి లింగంపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కుంగిపోయింది. స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకువెళ్లగా నూతన వంతెన నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

- సైదాపూర్ క్రాస్ రోడ్ లో తాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్ - సింగాపురం నుంచి డిల్లీ దాకా ఎదిగిన రైతు బిడ్డ - రాజ్యసభ సభ్యుడిగా హుజూరాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు - జయంతి వేడుకలకు భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు



**హుజురాబాద్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## 60 వేల వ్యయంతో రహదారి పునరుద్ధరించడంతో

# వాహనాల రాకపోకలు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న లో లెవెల్ కాజ్వే నిర్మాణం యెల్లారెడ్డి నియోజకవర్గంలోని మోతె గుర్జాల్ ఆర్అండ్‌బీ రహదారిలో వ%శీ%డ్రికల్ గ్రామం వద్ద ఉన్న లోలెవెల్ కాజ్‌వే ఇటీవలి వర్షాల కారణంగా దెబ్బతింది. తాత్కాలికంగా రహదారి మీద గ్రావెల్ వేసి రూ.60 వేల వ్యయంతో పునరుద్ధరించడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి, మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘటనాస్థలాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్‌కి ఆదేశాలు జారీ చేశారు. శాశ్వత పునరుద్ధరణ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగా సైడ్‌వాల్ నిర్మాణం, అదనపు పైపులు ఏర్పాటు చేయనున్నట్లు పి. మోహన్ ఇఇ తెలిపారు. దీనికి రూ.6 లక్షల అంచనా వ్యయం ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మాతా శిశు కేంద్రంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు

❑ అడ్మిట్ అయిన పేషెంట్లకు త్వరలో మధ్యాహ్న భోజనం ❑ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల ఆనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందుకు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం (4) నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ట్రస్టు ద్వారా సేవలందించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించనునట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 210, ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు. త్వరలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్ కు వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో

## అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓజోన్ పొర యొక్క ప్రయోజనాలను, ఓజోన్ పొర క్షీణత, ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలకు సంబంధించిన నమూనాలను, ఛార్ట్స్ ను తయారుచేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓజోన్ పొర అనేటువంటిది వర్షం మరియు ఎండాకాలంలో ఒక గొడుగు మనల్ని ఎలా కాపాడుతుందో ఓజోన్ పొర కూడా సూర్యుని నుండి వచ్చే యూవి కిరణాలను భూమి మీద పడకుండా కాపాడుతుందని అలాగే ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలను నివారణ మార్పులను విద్యార్థులకు వివరించారు. నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే. రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గా మధు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులుగా పెద్దపల్లి మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన కట్టేకోల మధుని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గా ఆముల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోచం మల్లయ్య, ఉపాధ్యక్షులు గా మద్దెల రామకృష్ణ, మట్ట రాజయ్య, కార్యదర్శులు గా చెవుల రాజయ్య, బండ రాజు ని నియమించినట్లు పేర్కొన్నారు. మాలల సమాన హక్కుల కోసం పోరాటాలు చేయాలనీ సుధాకర్ సూచించారు. తన నియామకానికి సహకరించిన నాయకులకూ కట్టేకోల మధు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి కల్పన. బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఆర్డిఓ పెద్దపల్లి గంగయ్య, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలలో విద్యార్థులు ప్రతిభ



**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** వరంగల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ యుపిఎస్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు సాధించారు. వీరిలో కే.వర్షిని, వై. శాన్వి, ఎం.కృతిక, ఎస్. శ్రీహిత, పి. శాన్వి, జై. వర్షిత కిక్ బాక్సింగ్ లో అద్భుత నైపుణ్యం ప్రదర్శించారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రిన్సిపాల్ సుజాత, కిక్ బాక్సింగ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ బండారి సంతోష్, పెద్దపెల్లి జిల్లా కిక్ బాక్సింగ్ ఇంచార్జ్ కర్ర వెంకటేష్ అభినందించారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## బీజేపీ నెక్ట్స్ జెన్  జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ గా అమరగాని ప్రదీప్ కుమార్



**ఎలిగేడు,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేశవ్యాప్తంగా జీఎస్టీ పన్ను రేట్లను తగ్గించడం ద్వారా దేశ ప్రజలకు కలిగే మేలును వివరించేందుకు నెక్ట్స్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్‌లి ను చేపట్టింది. ఈ ప్రచారం ద్వారా ప్రజలకు జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక స్థిరత్వంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ ప్రచారాన్ని పెద్దపల్లి జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు నెక్ట్స్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ పెద్దపల్లిలి జిల్లా కమిటీని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి నియమించారు. ఈ కమిటీకి అమరగాని ప్రదీప్ కుమార్ (9441135425) కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీలో సభ్యులుగా కోమళ్ళ మహేష్ (7013587729), మత్స్యగిరి రాము (7997435061), మరియు గుడ్ల వెంకటేష్ (9676047573) ఉంటారని తెలిపారు. ఈ ప్రచారాన్ని పెద్దపల్లి జిల్లాలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశామని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా పర్యటించి, జీఎస్టీలో జరిగిన మార్పుల వల్ల ప్రజలకు కలిగే మేలును వివరిస్తుందని పేర్కొన్నారు. ఈ కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి, జీఎస్టీలో తీసుకువచ్చిన మార్పులు సామాన్య ప్రజలకు ఎలా ప్రయోజనకరం అవుతాయో వివరిస్తారని, పన్నుల భారం తగ్గడం వల్ల వస్తువుల ధరలు దిగి వచ్చి, ప్రజలకు ఆర్థికంగా ఊరట లభిస్తున్న విషయాలను విరివిగా తెలియజేస్తారని కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నెక్ట్స్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'నెక్ట్స్ జెన్ జీఎస్టీ' ప్రచార అభియాన్ ప్రారంభమైందని, జీఎస్టీలో పన్ను రేట్లను తగ్గించి, సామాన్య ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలందరూ ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములై, జీఎస్టీ ప్రయోజనాలను అర్థం చేసుకోవాలని కోరారు. బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కి అమరగాని ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.